నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 18 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

# బస్సుల్లేక బోసిపోయిన బస్టాండ్

## -అనంతపురంలో జరగనున్న సీఎం సిద్ధం సభకు 62ఆర్టీసీ బస్సులు తరలింపు



**పీలేరు మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలకంటే వైసీపీ సభలు సమావేశాలే ముఖ్యమా? అన్నమయ్య జిల్లా:పీలేరు పట్టణంలోని ఆర్టీసీ బస్సుల్లేక బస్టాండ్ బోసిపోయింది. పల్లెలకు వెళ్లే బస్సులు కూడా రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో జగన్ రెడ్డి సిద్ధం సభకు ఆదివారం18న జరగనుండగా ఒకరోజు ముందే పీలేరు నుండి ఆర్టీసీ బస్సులు తరలించారు. పీలేరు

మిగతా 2లో

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

## -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో
## -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇన్చార్జ్ పుత్త నరసింహారెడ్డి..



**కమలాపురం మేజర్ న్యూస్:**రాష్ట్ర అభివృద్ధి, ప్రజల క్షేమం నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి అన్నారు, కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని అప్పయ్య పల్లె ఎస్సీ కాలనీ, గాంధీ నగర్, వినాయక నగర్, పోలీస్ లైన్, ఆక్సా నగర్ తదితర ప్రాంతాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు, శనివారం ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిపించాలని పుత్తా కోరారు , అనంతరం ఆయన మాట్లాడుతూ కమలాపురం మేజర్ పంచాయతీగా ఉండేదని నగర పంచాయతీగా మార్చాలన్న దాదాపు 20వేల జనాభా ఉండాలని జనాభా తక్కువగా ఉన్న కూడా ఈ వైసీపీ పాలకులు కమలాపురం ను నగర్ పంచాయతీగా మార్చి

మిగతా 2లో

## పసిడి పురంలో
# పాగా వేసేదేవరు?

### గరం గరంగా ప్రొద్దుటూరు రాజకీయాలు,,,
### ప్రచారం ప్రారంభించిన వైసిపి,,,
### అభ్యర్థి ఎంపికలో తాత్సారం చేస్తున్న టిడిపి,,,
### హ్యాట్రిక్ కోసం రాచమల్లు రాజకీయం,,
### పరువు కోసం టిడిపి ఆరాటం,,,
### ఈసారి హెూరాహెూరీ తప్పదు అంటున్న ప్రజలు,,

**కడప జిల్లాలో వ్యాపార పరంగాను, రాజకీయపరంగాను, ఆధ్యాత్మిక పరంగాను అత్యంత ప్రాముఖ్యత సంపాదించుకున్న నియోజకవర్గం ఏదైనా ఉంది అంటే అది ప్రొద్దుటూరు నియోజకవర్గం మాత్రమే. ప్రొద్దుటూరు ను పసిడిపురంగా, మినీ ముంబై గా పిలుస్తారు అంటే ఇక్కడ వ్యాపారాలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. కడప జిల్లాలో ఏ శుభకార్యానికి బంగారం కొనాలన్నా టక్కున గుర్తొచ్చే పేరు ప్రొద్దుటూరు. అలాంటి ప్రొద్దుటూరు లో వ్యాపారం తో పాటు రాజకీయాలు గరం గరం గా ఉంటాయి. ప్రస్తుతం అయితే ఆ వేడి మరింత ఎక్కువైంది. ఇప్పటికే సవాళ్లు ప్రతి సవాళ్ల తో ప్రొద్దుటూరు రాజకీయం జిల్లాలోని అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. జిల్లా ప్రజలు కూడ నియోజకవర్గం వైపు ప్రత్యేక దృష్టి సారించారు. గత ఏడాదికాలంగా ప్రొద్దుటూరు రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న మార్పులతో జిల్లాలో అన్నిటికంటే ప్రతిష్టాత్మకంగా ఈ నియోజకవర్గంలో ఇరు పార్టీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. మరి ఈసారి పొద్దుటూరు బరిలో నిలిచి గెలిచే పోటుగాడేవరో రానున్న ఎన్నికల్లో తేలనుంది.**





**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కడప జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాల లో మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో జరిగే రాజకీయం ఒక ఎత్తు అయితే, పొద్దుటూరులో జరిగే రాజకీయం మరోఎత్తు. నిత్యం వైసిపి, టిడిపి నాయకుల సవాళ్లు ప్రతి సవాళ్లతో నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే వేడి మొదలైంది. ప్రొద్దుటూరు ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డిల మధ్య చోటుచేసుకున్న అనేక సంఘటనలు ఈసారి ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయో ప్రజలకు ముందుగానే అర్థమయ్యేలా చేశాయి.వైసీపీ తరపున ప్రస్తుతం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరోసారి బరిలోకి దిగి సత్తా చాటేందుకు సిద్ధమవుతుండగా, టిడిపిలో టికెట్ పంచాయతీతో అభ్యర్థి నేనంటే నేనంటూ ముగ్గురు మధ్య పేచీ ఉండడం, ముగ్గురు

మిగతా 2లో

# నియోజకవర్గంలో ఏ జెండా ఎగురవేస్తారు?

## -పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్న నాయకులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**నియోజకవర్గంలో ఏజెంట్ ఎగురవేస్తారు అని జమ్మలమడుగు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి రోజురోజుకు ఎవరికొద్ది వారు ప్రచారం నిర్వహించుకుంటూ అధికార పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి చూపిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు మినీ మేనిఫెస్టోను విడుదల చేసినటువంటి వాటిని సంక్షేమ పథకాలను ప్రజలకు చూపిస్తూ ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించుకుంటున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో తెలుగు దేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు తమ విజయ సాధన కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రచారాలు పొత్తులు, తమ వర్గం వారు చేజారకుండా ఉండడం కోసం డబ్బును మంచినీళ్ల ప్రారంభ ఖర్చు చేస్తున్నారు.





వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ప్రస్తుత శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి ప్రచార కార్యక్రమాల్లో తల మునకలుగా ఉన్నారు. వైఎస్ఆర్సిపి టికెట్ పై గత కొన్ని రోజులుగా ఇక్కడి నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరుడు, కడప ఎంపీ అవినాష్ రెడ్డికానీ, ముఖ్యమంత్రి సతీమణి భారతి రెడ్డి కానీ పోటీచేస్తారు అనే ప్రచారం జరిగింది. దాంతో శాసనసభ్యులు సుధీర్ రెడ్డి స్తబ్దంగా ఉండిపోయారు. అయితే కడప ఎంపీ టికెట్ అవినాష్‌రెడ్డికి కేటాయించడం, భారతిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చినా జమ్మలమడుగు నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా లేనట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఎన్నికల కోసం 70 నుంచి 100 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికే ప్రచారం కోసం, తమ వర్గం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. జమ్మలమడుగు నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు సుముఖంగా లేకపోవడంతో అంత ఖర్చు చేసి ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు ఇంకెవరూ లేరని, తనకే టికెట్ తప్పకుండా వస్తుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రచారానికి కొన్ని రోజులుగా శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పర్యటించడం, కొత్తగా పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక వర్గాలు ఏర్పాటు చేసుకోవడం, అందుకు భారీగా బ్యానర్లు, విందులు ఏర్పాటు చేయడం ఇలాంటి వాటితో హెూరు ఎత్తిస్తున్నారు. అంతేకాకుండా 2019 ఎన్నికల్లో తన విజయానికి కృషి చేసిన గ్రామస్థాయి నాయకులు తమ చేజారిపోకుండా ఉండడానికి డబ్బు ధారాళంగా ఖర్చు పెడుతున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. వైఎస్ఆర్సిపి పార్టీకి

మిగతా 2లో

# రూములకు కట్టుదిట్టమైన భద్రత ఉండాలి

## -కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లె నియోజకవర్గం ఈవీఎం స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని ఇందుకు రెవెన్యూ మరియు పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



శనివారం అంగళ్లు లోని మదనపల్లి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్)లో ఏర్పాటుచేయనున్న తంబళ్లపల్లె నియోజకవర్గం ఈవీఎం స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల పంపిణీ, స్వీకరణ కేంద్రం ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల మ్యాపులను పరిశీలించి రిటర్నింగ్ అధికా రితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో భద్రపరిచే స్ట్రాంగ్ రూములను విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీఓ హరి ప్రసాద్, తంబళ్లపల్లె రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర, తాసిల్దారు, ఎన్నికల డీటి, సూపర్వైజర్లు, సెక్టరోల్ అధికారులు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చిన జగనన్న

### -ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల జిల్లా పరిషత్ పాఠశాలను శనివారం ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు ద్వారా జగనన్న ప్రభుత్వ బడుల రూపు రేఖలను మార్చేశారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రైవేటుస్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను ఆధునికరించడం, పిల్లలకు యూనిఫారం, బ్యాగులు, పుస్తకాలు, బూట్లు,డిజిటల్ బోర్డు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమ్మఒడి ద్వారా ప్రతి తల్లి అకౌంట్లో డబ్బులు వేయడం గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్ ఏ దేశ భవిష్యత్తు అని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థ పై చేస్తున్న ఖర్చు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదని దేశంలోనే నెంబర్ వన్‌గా విద్య వ్యవస్థ ఉన్నదని కావున ప్రతి తల్లిదండ్రులు మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకోవాలని అన్నారు.

## విజన్ లెస్ నాయకుడు జగన్ ...
## ఏపీలో పరిశ్రమలు జీరో....

### -మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి బాబుషరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 66వరోజు శనివారం సాయంత్రం మునిసిపాలిటీ పరిధిలోని 24వవార్డు మౌలానా ఆజాద్ 1,2,3,4 వీధులో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి,, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి,, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు బద్వేలి రవీంద్రారెడ్డి, మేస్త్రి బాషా,బేపారి గౌస్ బాషా,ససే అహమ్మద్, యర్రబల్లి హుస్సేన్, జుబేద్, రహ్మతుల్లా,నాసర్, అలీ అహమ్మద్, అబ్దుల్ రహీమ్,గఫార్, రసూల్ గౌస్, ఇనాయతుల్లా అబ్దుల్ రసూల్, మదార్ , మాజీ సర్పంచ్లు వెలువలి ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు తలారిపుల్లయ్య పాములేటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న పూర్వ విద్యార్థి కల్వకురి రమణ

### -50 వేల రూపాయలను కళాశాలకు విరాళం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ఎంపిటిసి కలవకూరి రమణ కళాశాల అభివృద్ధి కళాశాల వైస్ ప్రిన్సాల్ యస్. ప్రకాష్ రావు, సీనియర్ అధ్యాపకురాలు సులోచన, కళాశాల పిఆర్వో యంబడి ఈశ్వరయ్య,సీనియర్ అసిస్టెంట్ జాకిర్ హుస్సేన్, అధ్యాపకులు పీరయ్య,శ్రీనువాసులు, హరిబాబు,బాబు రవిచంద్ర,మల్లిఖార్జున, సుధీర సమక్షంలో రూ.50,000/ విరాళంగా ఇచ్చారు.తాను చదువుకున్న కళాశాల అభివృద్ధికి తన వంతుగా సహకారం అందించటం తన బాధ్యతని చెప్పారు. ఈ సందర్భంగా పూర్వ విధ్యార్థి ఎంపీటీసీ కలవకూరి రమణ డిగ్రీ కళాశాల అభివృద్ధి కి పాటుపాడుతున్న గురువులను శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పూర్వ విధ్యార్థి కలవకూరి రమణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి చెన్నరాయుడు, కలవకూరి నడిపి వెంకట సుబ్బయ్య మరియు కమ్మవారిపల్లె గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజలను ఉపాధి పనులకు దూరం చేశారన్నారు, నగర పంచాయతీ చేయడం వలన ప్రతి సంవత్సరం రెండుసార్లు పన్నులు చెల్లించాల్సి వస్తుందని దాని ద్వారా పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికార దాహంతో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల మధ్యకు వచ్చారని ప్రజలు నమ్మి అవకాశం ఇవ్వగానే అందర్నీ మోసగించారన్నారు, రాష్ట్ర ప్రజలు కూడా వైఎస్ బిడ్డగా ఏదో చేస్తాడని ఆశపడి ఓట్లు వేస్తే అందర్నీ నమ్మించి మోసం చేశారన్నారు, ఎడరాబోవు ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఈ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేస్తారన్నారు, ఆడబిడ్డ నిధి నుంచి 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు వారి అకౌంట్లో జమ చేస్తామన్నారు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు, యువగలం పేరుతో 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు అందజేస్తారన్నారు, అన్నదాతకు ప్రతిఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్నారు, ఇంటింటికి మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత రక్షిత త్రాగునీటి కులాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలను సంపన్నులు చేసే పి4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం సమకూరే విధంగా చేస్తారన్నారు, రాబోవు ఎన్నికలలో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి, కడప పార్లమెంట్ ముస్లిం మైనారిటీ టీడీపీ అధ్యక్షుడు ఖాదర్ భాష, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ టిడిపి నాయకులు రెడ్డి కరీం, ఐటిడిపి నబి రసూల్, టిడిపి సీనియర్ నాయకుడు ఏటూరి రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, వాసుదేవ రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఎల్లారెడ్డి, బోయిల్ల శంకర్ రెడ్డి, రామ మునిరెడ్డి, గండి నారాయణ, గుజ్జుల నారాయణ, ఎన్టీఆర్ రమణ, ఐటీడీపి శంకర్ యాదవ్, రవిశంకర్ యాదవ్ దాది రామయ్య, సుధాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, రాము, మల్లేష్, రెహనా, భాగ్యలక్ష్మి, కృష్ణారెడ్డి, నారాయణ, చెన్న కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## పసిడి పురంలో పాగా వేసేదేవరు?

**(మొదటి పేజీ తరువాయి)** టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నడంతో ఎవరు చివరకు ఎవరు టికెట్టు దక్కించుకుంటారో అని టిడిపి శ్రేణులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి శివప్రసాద్ రెడ్డికి పోటీగా టిడిపి నుండి ఎవ్వరు బరిలో నిలిచిన ఈసారి ఎన్నికలు మాత్రం ఆషామాషీగా జరిగేలా కనిపించడం లేదు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో ప్రొద్దుటూరు పట్టణంతో పాటు రాజుపాలెం మండలం కూడా ఉంది. దాదాపు రెండు లక్షల 50వేల ఓట్లు ఉన్న ఈ నియోజకవర్గంలో వైసిపి తో పాటు టిడిపి పార్టీ కూడా బలంగానే ఉంది. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కావడం, వైయస్ అనుచరులు పెద్ద ఎత్తున ఈ నియోజకవర్గము లో ఉండడం వైసిపికి బలం అయితే, ఇటీవల టిడిపిలో బలమైన నేతల చేరిక, ఆర్థిక అంగ బలం ఉన్న నాయకులు టిడిపికి అండగా ఉంటారనే ఊహాగానాల నేపథ్యంలో ఈసారి మాత్రం ప్రొద్దుటూరు ఎన్నికలు కౌంటింగ్ అయ్యేదాకా నువ్వా నేనా కొనసాగనున్నాయి.

**హ్యాట్రిక్‌పై రాచమల్లు గురి...**

ప్రొద్దుటూరు ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హ్యాట్రిక్ విజయం పై గురి పెట్టారు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన ఆయన ఈసారి కూడా విజయం సాధించి గోల్డెన్ మెమరీని సొంతం చేసుకోవాలని పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన ప్రజలకు 10 ఏళ్లలో తాను చేసిన మంచిని గురించి వివరిస్తూ, ప్రొద్దుటూరుకి తాను చేసిన అభివృద్ధిని చూపిస్తూ ప్రచారంలో అందరి కంటే ముందున్నారు. టికెట్ విషయంలో అధిష్టానం నుండి స్పష్టమైన సమాచారం ఉండడంతో ఆయన ప్రచారంలో దూసుకుపోతూ ముచ్చటగా మూడోసారి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే విజయం సాధించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ప్రొద్దుటూరులో రాచమల్లు చరిష్మా, వైయస్ జగన్ అండదండలు, స్థానికంగా చేసిన మంచి పనులే తమను గెలిపిస్తాయని వైసిపి కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు.

**అభ్యర్థి పంచాయతీతోనే సరి!**

వైసిపి ఒకపక్క ప్రచారంలో దూసుకుపోతుంటే టిడిపి లో మాత్రం టిక్కట్టు నాకంటే నాకంటూ ఎవరికి వారు మీడియా సమావేశాల్లోని వెల్లడిస్తున్నారు. మరి టికెట్ ఆశిస్తున్న నేతలలో ఒకరికి టికెట్ ఇస్తే మిగిలిన వారు సహకరిస్తారా అనే అనుమానం కార్యకర్తల్లో భారీగానే కనిపిస్తుంది. ఒకవేళ ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేస్తాం అని ముందుకు వస్తే మాత్రం ప్రొద్దుటూరు రాజకీయాలు కడప జిల్లా చరిత్రలో స్థాయిగా నిలిచిపోయేలా, అందరికీ గుర్తుండి పోయేలా హొరాహొరీగా జరగడం ఖాయం. అలా కాకుండా గిల్లికజ్జాలతో కాలం వెళ్ళదీస్తే మాత్రం ఈసారి కూడా ప్రొద్దుటూరులో ఫ్యాన్ గాలి తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు.మరి ఐకమత్యంగా పనిచేసి టిడిపి నాయకులు గెలుపు కృషి చేస్తారో లేక వ్యక్తిగత ప్రతిష్టకపోయి పార్టీ నీ నట్టేట ముంచుతారో వేచి చూడాల్సిందే.మొత్తానికి ఎన్నికలల్లో బెట్టింగ్ లు కూడ జోరుగా కొనసాగే అవకాశం మెండుగా ఉంది.

## నియోజకవర్గంలో ఏ జెండా ఎగురవేస్తారు?

**(మొదటి పేజీ తరువాయి)** కూడా అంత ఖర్చు పెట్టుకుని పోటీ చేసే సత్తా ఉన్న నాయకుడు సుధీర్ రెడ్డి మాత్రమే. జూదం లాంటి ఇప్పటి రాజకీయ పోటీలో గెలిచినవారు సంబరాలు చేసుకుంటే, ఓడిన వాళ్ళు కృంగిపోయే పరిస్థితి ఉంది. దానికితోడు ఒక వరలో రెండు కత్తులు ఇమడవు అన్న సామెత ప్రకారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కలిసి మనస్ఫూర్తిగా విజయానికి కృషి చేయరు అనే భావన ప్రజల్లో బలంగా ఉంది. మరోవైపు రామసుబ్బారెడ్డి వర్గంలో అత్యధికులు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఉవ్విళ్లు ఊరుతున్నారు. దాంతో వర్గాలను కట్టడం చేసుకోవడం సుధీర్ రెడ్డికి అనివార్యమైంది. అయితే గత ఐదు సంవత్సరాల కాలంలో సంపాదించిన ధనంతో పోల్చుకుంటే ఇప్పుడు ఖర్చు చేసేది పెద్ద మొత్తం ఏమీ కాదని జమ్మలమడుగు వాసుల అభిప్రాయం. అయినా జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అభిమానం ఇప్పటికీ వైఎస్ఆర్సిపికి ఉన్న బలమైన వర్గం సుధీర్ రెడ్డి వైపే కొనసాగితే పోటీ అమీతుమీ తేల్చుకునేలా ఉంటుంది. తెలుగుదేశంపార్టీ తరపున దేవగుడి భూపేష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ప్రకటించేసింది. అంతకు మూడుసంవత్సరాల ముందు నుంచి యువకుడైన భూపేష్ రెడ్డి ప్రజల్లో తిరుగుతూ, ప్రజల సమస్యలపై స్పందిస్తూ, నియోజకవర్గంలో తన ఓటు బ్యాంకు సుస్థిరం చేసుకుంటున్నారు.తన కుటుంబానికి ప్రతి గ్రామంలో ఉన్న వర్గాలను సమీకరించడంతోపాటు, అధికార పార్టీ చేయని అభివృద్ధిపై ధ్వజమెత్తుతూ, తన ప్రసంగాలతో ప్రచారం చేస్తున్నారు. అయినా ధనం ఓటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు తమ అధికారాన్ని సొమ్ముగా మార్చుకున్నారు. వందల, వేల కోట్ల రూపాయల నిధులను ఇప్పటికే సమీకరించుకున్నారు అని ప్రతిపక్షాలు ఆరోపిస్తూ వున్నాయి. దాంతో ధనం రూపేనా ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సిపికి ఓట్లు పోలయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా మొదటిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డికి చివరి ఓటు లెక్కింపు వరకు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. నోట్లు, దొంగ ఓట్లు, వర్గాలను కాపాడుకోవడం వైఎస్ఆర్సిపి పని అయితే,తమ వర్గాలను కాపాడుకోవడం, ప్రత్యర్థి వర్గాల ను తమ వైపుకు తిప్పుకోవడం, తాము గెలిస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గ ప్రజలకు చేయబోయే అభివృద్ధి పనులను తెలుపుతూ ప్రచారం చేసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఇరువురు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజవర్గంలో ఏ పార్టీ ప్రజలను గెలిపిస్తారో వేచి చూడాల్సిందే

## బస్సుల్లేక బోసిపోయిన బస్టాండ్

**(మొదటి పేజీ తరువాయి)** డిపోకు చెందిన 85ఆర్టీసీ బస్సులు ఉండగా అందులో 62బస్సులు సీఎం సభకు తరలించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. దూరాభారం వెళ్లనున్న ప్రయా ణికులు వరుసగా రెండు రోజులు బస్సులు ఉండవని తెలుసుకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పల్లెవెలుగు సర్వీస్ లుకూడా లేని పరిస్థితి ఏర్పడింది ఇక ప్రైవేటు వాహనాలుకూడా అంతంత మాత్ర మేనని ఆవేదన వ్యక్తంచేస్తూ న్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజా, ప్రయాణికుల ప్రయోజనాల కంటే సభలు సమావేశాలే ముఖ్యమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

సూర్య
www.suryaa.com



## వాలంటీర్లకు అభినందన



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా 2,55,464 వాలంటీర్లు ఉండగా పెన్షన్ కానుక, ఆసరా పథకాల, లబ్ధిదారుల మనోభావాల సేకరణలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు ఎమ్మెల్యేల చైర్మన్లు కమిషనర్ల సమక్షంలో సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా, పురస్కారాలు, నగదు బహుమతులు అందిస్తూ వస్తున్న ప్రభుత్వం వరుసగా 4 ఏడాది పుష్కరాలు నగదులను గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించి,7 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా యర్రగుంట్ల నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలంటీర్లకు అభినందనలు, భాగంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, పట్టణంలో 9 సచివాలయాలు, 181 వాలంటీర్లు వారిలో 5 మంది ఉత్తమ సేవలు అందించిన వారికి సేవ రత్న అవార్డు గ్రహీతలు అయినా, వెంకటలక్ష్మి న్యూ కాలనీ సచివాలయం, కుంచపు లత వినాయక నగర్ సచివాలయం, చిట్టేపు శశికళ రాణి వనం సచివాలయం, ఉప్పరపల్లి వరలక్ష్మి దేవి మహాత్మా నగర్ సచివాలయం, టేల్లాల రాధా శాంతినగర్ సచివాలయం, కి సేవ రత్న అవార్డు ధ్రువీకరణ పత్రము, శాలువాలు ఆయా వార్డు కౌన్సిలర్లతో దగ్గరుండి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే, అవి నిర్వహించడంలో ముందుండి సాగిపోతున్నది వాలంటరీలనని కొనియాడారు. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వర్ర చంద్రకళ, కౌన్సిలర్లు ఆలీ, ఎరికల, రెడ్డి నాగిరెడ్డి,భాస్కర్, వైఎస్ఆర్సిపి నాయకులు, వర్ర డేవిడ్, కోక కోలగొస్, ఆర్వో నాగిరెడ్డి, సచివాలయాల సిబ్బంది,మున్సిపల్సిబ్బంది, నాయకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

**- చిన్నారులకు వీల్ చైర్లు ఎంతో ఉపయోగకరం**

**- ఎంపిడిఓ దివిజ సంపతి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలోని విధ్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ దివిజ సంపతి పేర్కొన్నారు. శుక్రవారం విద్యాశాఖ, అలింకో సంస్థ ఆధ్వర్యంలో వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గుర్తించి దాదాపు 5 మంది చిన్నారులకు వీల్ చైర్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు వీల్ చైర్లు ఎంతో ఉపయోగకరమని, వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపునకు బాగా ఉపయోగపడుతాయన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగ చిన్నారికీ రూ. 1000 లు ఎంఇఓ-1 జాఫర్ సాదీక్ అందజేశారు. భవిత దివ్యాంగుల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు చక్కగా చదువులో రానించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 స్టాలిన్ ఐజాక్, ఐఇఆర్పీలు యశోద, సుజాత, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆనంద్, హెచ్ఎం రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయులు సుకన్య, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ట్స్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ప్రభావతి, శ్రీనివాసులు రెడ్డి దంపతుల కుమార్తె నేహశ్రీ పుట్టిన రోజు సందర్భంగా భవిత దివ్యాంగ చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు. తమ కుమార్తె పుట్టిన రోజున దివ్యాంగ చిన్నారుల మధ్య వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## మైన్స్ అధికారులను అడ్డుకున్న రైతులు

**వీరబల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం పోలు చెన్నారెడ్డి గారి పల్లె సమీప మాండవ్య నదిలో ఇసుక అక్రమ రవాణా చేయడానికి మైన్స్ అధికారులు మరియు మండల తాసిల్దార్ సిబ్బంది కలిసి ఇసుక రీచ్ పెట్టడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు రిచ్ వద్దకు వెళ్లి మైన్స్ అధికారులను అడ్డుకున్నారు ఈ ప్రాంతంలో ఎక్కడైనా ఇసుక రీచ్ పెడితే బోరుబావులు అడుగంటిపోయి మామిడి చెట్లకు నీళ్లు లేకుండా పోతాయని గ్రామస్తులు మండిపడ్డారు పోల్ చెన్నా రెడ్డి గారి పల్లెకు చెందిన రైతు బాబుల్ రెడ్డి మైన్స్ అధికారులపై మండిపడ్డారు ఎందుకనగా మైన్స అధికారులు ఫిల్టర్లు ఎందుకు వేశారు అంటూ మైన్స్ అధికారులు రైతులను కోరగా నియోజకవర్గంలో ఫిల్టర్లను తొలగించండి మేము కూడా తొలగిస్తామంటూ రైతులు మైన్స్ అధికారులపై మండిపడ్డారు ఇసుక రీచ్ ఇక్కడి నుంచి తీసుకువెళ్లడానికి మీకు



అనుమతులు ఎవరిచ్చారు అంటూ గ్రామస్తులు నిలదీశారు ఇసుక రీచ్ పెట్టాలంటే రాయ చోటి ఏరియాలో ఇసుక రీచ్ లు పెట్టుకోవాలని రైతులు తెలిపారు తిరిగి అధికారులు వెళ్ళిపోయారు.



## సంక్షేమం, అభివృద్ధి చూసి వైసీపీకి ఓటెయ్యండి

**-ఎమ్మెల్యే రాచమల్లు**

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** ప్రజాసంక్షేమం, అభివృద్ధి చూసి వైసీపీ ఓటు వేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం 2వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని కౌన్సిలర్ ద్వార్శల భారతి, భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రజలు ఎంతో సంతోషంగా మమ్మల్ని ఆదరించడం చూస్తుంటే రాజకీయాలంటే ప్రజాసేవ అన్నారు. దాదాపు 90శాతం మంది ఏకపక్షంగా ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కేవలం స్వార్థ రాజకీయాల కోసం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చెన్నకేశం స్వామి దేవాలయానికి చెందిన భూమిలో ప్రజల సౌకర్యం కోసం తన సొంత నిధులతో గ్రావెల్ రోడ్డు వేశానని, ఆ భూమిని కబ్జా చేయడానికి కాదని తెలిపారు . స్థలాల కోసం ఒక బ్రాహ్మనున్ని చంపింది మరియు డీఏడబ్ల్యూ కళాశాల స్థలం కబ్జా చేసింది ఎవరో ప్రొద్దుటూరు పట్టణ ప్రజలకు తెలుసుఅన్నారు. రాజకీయ స్వార్థంలో మాట్లాడటం వరదకే చెల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్రమంలో వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ద్వార్శల భాస్కరరెడ్డి, గురునాథరెడ్డి, కృష్ణారెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల శేషారెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు, వాడు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి పల్లకి ఉత్సవం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి పల్లకి ఉత్సవం వైభవోపేతంగా జరిగింది. ఉదయం స్వామివారి కి టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబు లు ఆగమశాస్త్ర ప్రకారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మంత్రోచ్చారణల మధ్య స్వామివారిని పల్లకి ఉత్సవం పై ఉంచి గోవింద నామస్మరణల మధ్య ఆలయ మాడవీధులతోపాటు కోసువారిపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్వామివారి భక్తులు గోవింద నామ స్మరణతో భజనలు, కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు. స్వామివారి పల్లకి ఉత్సవ కార్యక్రమంలో తంబళ్లపల్లె మండలంలోని భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. పై కార్యక్రమాలను టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్ లు పర్యవేక్షించారు.

## పశువులకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించుకోవాలి

**-పశువైద్యాధికారి జయప్రకాష్**



**వీరబల్లి మేజర్ న్యూస్:** పశువులకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించుకోవాలని మట్టి పశు వైద్యాధికారి జయప్రకాష్ అన్నారు శనివారం మట్టి గ్రామపంచాయతీ లో పశువులకు ఇన్సూరెన్స్ చేయించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పాడి పశువులు మరియు గొర్రెలు మేకలు లకు ఇన్సూరెన్స్ చేయించుకుంటే అకస్మాత్తుగా జీవాలు మృతి చెందినప్పుడు ఇన్సూరెన్స్ డబ్బులు వస్తుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇప్పటికే మండల వ్యాప్తంగా ఒక లక్ష 30 వేల రూపాయలకు పైగా ఇన్సూరెన్స్ రావడం జరిగిందని ఆయన అన్నారు అదేవిధంగా ఆవులకు ఎలాంటి జబ్బులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు ముఖ్యంగా ఆవులకు మంచి పౌష్టికాహారం అందించి ఆవులను ప్రతిరోజు శుభ్రం చేసి శుభ్రత పాటించాలని అప్పుడే మూగజీవాలకు ఎటువంటి జబ్బులు రావని తెలిపారు మూగజీవాలు చాలా ఉండేవారు ఊరు బయట ఉంటే మంచి వాతావరణం బాగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య సమస్యలపై మున్సిపల్ ఆఫీస్ ముట్టడి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్లు, డ్రైనేజీ, అస్తవ్యస్తంగా ఉన్న కాలువల్లోని పూడిక తీత, చెత్త నిర్వహణ, రోగాలను వ్యాపింప చేస్తున్న దోమల సమస్యపై పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నేడు ప్రొద్దుటూరు పట్టణంలో భారీ




ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అధికారులను కొత్తగా వేసిన రోడ్ల పైన, కాలవలలో పూడిక చెత్త నిర్వహణపై ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల కోసం అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం వివిధ జూనియర్ కళాశాలల్లో అవగాహన నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలిపారు. శుక్రవారం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివేటందుకు అధ్యాపక బృందం విభిన్న ప్రాంతాల్లోని జూనియర్ కళాశాలలను సందర్శించి విధ్యార్థులకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అలాగే అన్ని సదుపాయాలు కలిగిన వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**- సీఐ ఏపీ మస్తాన్ మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్**

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి గొల్లపల్లె దళితవాడలో ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ సీఐ ఏపీ మస్తాన్ మరియు వారి పోలీసులు బృందంతో పాల్గొని ఊరి ప్రజలతో మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ దగ్గరలో ఉన్న సందర్భంగా ఎవరే గాని ఇటువంటి సమస్యలకు ఎటువంటి గలాటాలకు లోను కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలక్షన్ల ప్రశాంతంగా జరిగే వాతావరణాన్ని కలిగించేలా ప్రజల సహకరించాలని తెలపడం జరిగింది.ఎవరైనా అలా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట వ్యతిరేక పనులతో చట్టం చేతిలోకి తీసుకొని గలాటలు వంటివి కోరి తెచ్చుకున్న చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఊర్లలో ఎటువంటి సమస్యలు ఉన్న ఎటువంటి గలాటాలు జరిగిన 100 కు కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మైదుకూరు సిఐ ఏపీ మస్తాన్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మైదుకూరు పోలీస్ ఇబ్బందులు పాల్గొనడం జరిగింది.



## డి.ఎస్.పిని యశ్వంత్‌ను కలిసిన నాయకులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** మర్యాదపూర్వకంగా జమ్మలమడుగు డిఎస్పి డాక్టర్ యశ్వంత్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాముల బ్రహ్మానంద రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డి శనివారం డిఎస్పి కార్యాలయంలో కలిశారు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికల సమయంలో ప్రశాంతంగా నిర్వహించే విధంగా చూడాలని ఆయనకు తెలిపారు అంతేకాకుండా జమ్మలమడుగు నియోజకవర్గంలో కానీ డివిజన్ పరిధిలో గాని ఫ్యాక్షన్ గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసులు తో గస్తీ ఏర్పాటు చేయించి సామాన్య ప్రజలు వారి ఓటు హక్కును వినియోగించే విధంగా చూడాలని తెలిపారు ప్రస్తుత వాతావరణం లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా నియోజవర్గంలో ఎవరి ఓటు వారు ఉపయోగించుకుంటున్నారని ఈ 2024 ఎన్నికల్లో కూడా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు అనంతరం డిఎస్పి కి సన్మానం చేశారు

## ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి




**లక్కిరెడ్డిపల్లి మేనేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి జేఏసీ చైర్మన్ కొండూరు బలరామరాజు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు కార్యాచరణలో భాగంగా నాల్గవ రోజు లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ,అంతవరకు 30 శాతం ఐ.ఆర్ ప్రకటించాలని ,పెండింగ్లో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని, జిపిఎఫ్ మరియు ఏపీజిఎల్ఐ లోన్ మరియు సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ కొరకు నిధులు మంజూరు చేయాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ,పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.హెల్త్ కార్డులపై అన్ని నెట్వర్క్ ఆసుపత్రులో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందేటట్లు చూడాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు జాప్యం లేకుండా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో కార్యదర్శి మల్ రెడ్డి,ఉపాధ్యక్షులు దేవదానం, రామకృష్ణ,విశ్వనాథ, సాహెబ్ పీర్,జిల్లా ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు శాంతమ్మ ,పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వి.వెంకటరమణ ,రామచంద్ర, రహమతుల్లా మరియు వివిధ శాఖల ఉద్యోగులు రహీం,విమల్ కుమార్ ,వెంకటేష్ ,శ్రీనివాసులు ,పెన్షనర్లు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలకు సంబంధించి ఏ సమస్య నైనా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురండి -కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య,మేజర్ న్యూస్:** ఎన్నికలకు సంబంధించి ఏ సమస్య అయినా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక రాయచోటి లోని కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సార్వత్రిక ఎన్నికలు 2024 పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, వెబ్ కాస్టింగ్, సున్నితమైన మరియు అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై ఏ సమస్యలు ఉన్నా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే ఫిర్యాదులపై త్వరగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్ మరమ్మతులను త్వరితగతిని పూర్తి చేయాలి

**- ఈవిఎం స్ట్రాంగ్ రూములను పటిష్టవంతం చేయండి**
**- పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులకు రైలింగ్ ఏర్పాటు చేయండి**
**- అధికారులలు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే ఈవీఎంల స్ట్రాంగ్ రూములను భద్రతపరంగా మరింత పటిష్టవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మదనపల్లిలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.మొదట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మదనపల్లె పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు,ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి,ఒక్క మదనపల్లి మండలంలో ఎన్ని లోకేషన్లు ఉన్నాయి,పోలింగ్ కేంద్రాలు ఎన్ని, అందులో ఒకే కేంద్రంలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉన్నవి ఎన్ని,అలాగే నాలుగు,మూడు,రెండు,ఒకటి ఉన్న కేంద్రాలు ఎన్ని,ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా,ప్రతి పోలింగ్ కేంద్రానికి బయట పీఎస్ నెంబర్లు ఏర్పాటు చేశారా తదితర అంశాలలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మదనపల్లి పట్టణ ప్రాంతంలో ఎన్ని ఫారంలు పెండింగులో ఉన్నాయి,ఇందులో ఫారం 6,7,8, 8ఏ ఎన్ని వచ్చాయి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు,తుది జాబితా తర్వాత మార్పులు చేర్పులకు ఎన్ని దరఖాస్తులందాయి వాటి పరిష్కారం అంశాలపై కూడా ఆర్డీవో మరియు మున్సిపల్ కమిషనరును వివరాలు అడిగి తెలుసుకున్నారు.వచ్చిన ఫారంలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం మదనపల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేయనున్న ఈవీఎంల స్ట్రాంగ్ రూములను విస్తృతంగా కలియతిరిగి ప్రతి గదిని పరిశీలించారు.ఏయే నియోజకవర్గాల ఈవీఎంలను అక్కడ భద్రపరుస్తారని కలెక్టర్ అడగగా మదనపల్లె పట్టణ గ్రామీణ,నిమ్మనపల్లె,రామసముద్రం మండలాల ఈవీఎంలను భద్రపరచడం జరుగుతుందని ఆర్డీఓ కలెక్టరుకు వివరించారు.అధికారులకు సూచించారు.స్ట్రాంగ్ రూములు ఏమైనా లీకేజీలు ఉన్నాయని పరిశీలించాలని,స్కూళ్లలో మరమ్మత్తులు ఏవైనా ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు.స్ట్రాంగ్ రూము మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని,ఈవీఎంల స్వీకరణ,పంపిణీ కార్యక్రమానికి పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,తహసిల్దార్ రమాదేవి,జడ్.పి.హెచ్.ఎస్ హెచ్.ఎం సుబ్బారెడ్డి ఎన్నికల సూపర్వైజర్లు,సెక్టరోల్ అధికారులు,బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్య ధోరణి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

**-రైతుల సమస్యలు పరిష్కరించాలి... రైతు దేశానికి వెన్నుముక**
**-పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ అందించాలి.**
**-విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ**



**సిద్దవటం మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ సిబ్బంది విధులలో నిర్లక్ష్య ధోరణి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ హెచ్చరించారు. సిద్దవటం మండలంలోని లింగంపల్లి 33/11 సబ్‌స్టేషన్ను తదితర ప్రాంతాలలో లైన్లను, ట్రాన్సఫార్మర్లను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల సిబ్బంది మరియు అధికారులతో లింగంపల్లి 33/11 సబ్‌స్టేషన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయలు అధికంగా ఉన్నాయని చిన్నపాటి గాలులకు కూడా అంతరాయం ఏర్పడుతుందని సిబ్బంది లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించాలాన్నారు. ముందస్తు మరమ్మత్తులు చేయాలని లైనులకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించుటకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉద్యోగులు వెలుగునిచ్చేవారని ఒక రైతుకి సరైన సమయంలో స్పందిస్తే ఆ రైతు పంటలు పండించి పదిమందికి ఆహారం ఉత్పత్తి చేస్తాడన్నారు. అదేవిధంగా తను కూడా సంతోషంగా ఉంటాడని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని, రైతు దేశానికి వెన్నుముకని తెలియజేస్తు విధిగా రైతు సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులు పై వెంటనే స్పందించాలన్నారు. రానున్న పది మరియు ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల వద్ద ట్రాన్స్ఫార్మర్లను, లైన్ల నిర్వహణ ముందస్తుగా చేపట్టి అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ అందించాలని ఆదేశించారు. కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి కేటాయించిన ప్రదేశాల్లో నివాసాలు ఉండని ఉద్యోగులకు సంస్థ చెల్లిస్తున్న ఇంటి అద్దె భత్యం ఆపివేయాలని ఆదేశించారు. సంస్థపై ప్రజలలో సంతృప్తికరస్తాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పని చేయాలని తెలియజేసారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేసి విద్యుత్ ప్రమాదాలు లేకుండా చేయాలని సూచించారు. వ్యవసాయ పొలాలకు విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని తద్వారా అంతరాయాలు ఏర్పడటమే కాకుండా విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తాయని ప్రజలను చైతన్యవంతులను చేసి విద్యుత్ కంచెలను నిర్మూలించాలని ఆదేశించారు. పగటి పూట వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయని పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా పగటిపూట వీధిలైట్లు వెలుగుతున్నాయని తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకూడదని విద్యుత్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలన్నారు. వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. దృఢమైన సంకల్పం ఉంటే ఎంతటి కష్టతరమైన పని అయినా సాధ్యమేనన్నారు. విద్యుత్ చౌరన్ని అరికట్టాలని పురోగతి లేకపోతే చర్యలు తప్పవన్నారు. ఈసమావేశంలో రాజంపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి , ఏఈ లు, అకౌంట్స్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అగ్రహారం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా ఖాజీపేట మండలం అగ్రహారం గ్రామములో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించన మోదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమాచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్ కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు.నేను రెండు సార్లు ఓడిపోయిన ఒక్కసారి నన్ను కూడా గెలిపించండి అని కోరడమైనది.కార్యక్రమంలో మండల తెలుగు దేశంపార్టీఅధ్యక్షుడుతిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,చిన్న, క్లస్టర్ ఇంచార్జ్ నంద్యాల సుబ్బయ్య వీరయ్య,జలీల్, ఫరూఖ్ ,వెంకటయ్య, పుల్లయ్య నాయుడు, గోవిందు సుబ్బయ్య,బండివెంకటేష్,సుబ్బిరెడ్డి, శివారెడ్డి, అచ్చుకట్ల జిలాన్, జండాలభాష, పిచ్చినాయుడు, షమీ,సుబ్బారెడ్డి, రమణ, మల్లి ఖార్జున రెడ్డి, కృష్ణారెడ్డి,బుజ్జిరెడ్డి,వెంకట రామిరెడ్డి, హరినాథ్ రెడ్డి,శ్రీరాములరెడ్డి,రవికుమార్‌యాదవ్, రవీంద్రారెడ్డి,తొట్టె రాము,సర్పంచ్ వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు,కిషోర్ రెడ్డి,శంకర్ రెడ్డి,వెంకటేష్,తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, పాల్గొనడం జరిగింది.

# సకలజనుల ఐక్యతా ర్యాలీని జయప్రదం చేయండి



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సహకరించే పార్టీలను గుర్తిస్తూ,జిల్లా చేయకుండా మోసం చేసిన అధికార పార్టీని హెచ్చరిస్తూ,మదనపల్లె జిల్లా ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 20న బహుజనసేన ఆధ్వర్యంలో మదనపల్లిలో జరిగే సమరభేరి, సకలజనుల ఐక్యతా ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,మదనపల్లి జిల్లా సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బి.కొత్తకోట పట్టణంలోని జ్యోతి బస్టాండులో అంబేద్కర్ విగ్రహం ఎదుట గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, మాట్లాడుతూ పుంగనూరు,పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలను కలిపి మదనపల్లిని జిల్లాగా కేటాయించాలన్నారు.ఈ నెల 20న మదనపల్లిలోని ఎస్టేట్ వద్ద నుండి ర్యాలీ ప్రారంభ మవుతుందని అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి కొండుపల్లి ఆనంద్, ఏఐటియుసి మండల అధ్యక్షులు జి.రఘు నాథ్, సిపిఐ మండల కార్యదర్శి డి.చిన్నరెడ్డప్ప, పట్టన కార్యదర్శి ఎం.అష్రఫ్అల్లి,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు కొండకిందపల్లికృష్ణారెడ్డి, కార్మిక నాయకులు గంగులప్ప, నారాయణ స్వామి,ఉత్తన్న, గంగాధర్, రమేష్,దుమ్ము. బాబు,ఖాదర్ బాషా, చంద్ర, సతీష్,నరసింహా,రవి, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ జైత్రయాత్ర కొనసాగాలి

## – రాప్తాడు సిద్ధం సమరభేరీకి తరలిరండి
## – పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహిస్తున్న యుద్ధం సమరభేరికి వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జగన్మోహన్ రెడ్డి జైత్రయాత్ర కొనసాగింపుకు ఆశీర్వచనాలు అందించాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పులివెందులలోని వైయస్ మనోహర్ రెడ్డి నివాసం నందు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లతో పత్రికా ముఖంగా ప్రసంగిస్తూ భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదివారంఅనంతపురంజిల్లాలోని రాప్తాడు వేదికగా సభనిర్వహించడం జరుగుతుందని ఇప్ప టికే వాటికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని భీమిలి, ఏలూరు సభలు విజయవంతంతోకార్యకర్తలు మరింత ఉత్సా హంతో కదలి రావాలని అన్ని వర్గాల వారికి కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు పలుస్తున్నారని ఈ పథకాలన్నీ కేవలం ముఖ్య మంత్రి పాదయాత్రలో ఇచ్చినటు వంటి హామీ మేరకు చిత్తశుద్ధితో అమలుపరు స్తున్నారని ఇదే సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే రానున్న కాలంలో కూడా ముఖ్య మంత్రికి అండ దండలు అందించి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ప్రభుత్వం అందించినసంక్షేమపథకా లను ప్రజలకు వివరించి ముఖ్య మంత్రికి తమ ఓటు ద్వారా మద్దతు పలికేందుకుఅందరినీసన్నద్ధం చేసేందుకు ఇటువంటి సభలు దోహదపడతాయని కావున వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో సమరభేరికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ

**కడప మేజర్‌న్యూస్ :** కడప 28వ డివిజన్ లో బాబు ష్యూరుటి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిన కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఆర్ మాధవి రెడ్డి, గోవర్దన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వికాస్ హరి, రాఘవ, అబుజార్, అలౌద్దిన్, అల్లబక్ష, కమల్ బాషా, జిలానీ బాషా, జమీల్, అఫ్జల్, బాషా, జయకుమార్, ఖజపీర్, తదితరులు పాల్గొన్నారు..



# తాగునీటి సమస్యను పరిష్కరించిన మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మం దలంలోని పందిల్లపల్లి పంచా యతీలోని జే. వడ్డేపల్లి గ్రామస్తులు కొన్ని నెలలుగా తాగునీటితో ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారు.దీంతో గ్రామస్తులంతా రాయచోటి నియోజక వర్గం టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సంప్రదించి తమ గ్రామానికి మంచినీటి బోరు వేసి దాహం తీర్చాలని మీ వెంట మేము ఉంటామని కోరారని గ్రామస్తులు తెలిపారు.వెంటనే స్పందించిన మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి జే. వడ్డేపల్లిలో బోరు పాయింట్ పెట్టించి తన సొంత నిధులతో బోరు వేయించారు. అంతేకాకుండా గ్రామంలో పైపులైన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలద్వారా తాగునీరు అందిస్తామని ఆయన ప్రజలకు తెలియజేశారు.



జే.వడ్డేపల్లిలో బోరు పాయింట్ ప్రారంభిస్తున్న టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సీఎం సురేష్ నాయుడు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** టిడిపి గెలుపు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మలుపు తిరుగుతుందని సీఎం సురేష్ నాయుడు రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రజా మద్దతుతో విజయం సాధించి అధికారంలోకి వస్తామని సీఎం సురేష్ నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆయన ఎన్నికల ప్రచారాన్ని రామేశ్వరం మునిస్వామి దేవాలయాల్లో పూజలు, ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని మరిచి పోయాయన్నారు. వీటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానికి ప్రజలు అధికారం కట్టబెడతారున్నారు.ఈ కార్యక్రమంలో వి ఎస్ ముక్తియర్,శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ భాషా టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాములవారిని దర్శించుకున్న జడ్పీ చైర్మన్



రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆడపూరు గ్రామం దిగువ హరిజనవాడ నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సీత లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్, రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్పిటిసి గడికోట ఉషారాణి, గడికోట వెంకట సుబ్బారెడ్డి దంపతులు ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, నాయకులు పాటూరు వాసు, అరిగే హరిబాబు,ఆనాల మధు యాదవ్, మోదపోతుల సుధా, కసిరెడ్డి నరసింహారెడ్డి, మహబూబ్ బాషా, ఆడపూరు నరసింహారెడ్డి, మౌలాలి, శంకర,రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు గర్వించతగవి



వాలంటీర్‌కి సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** వాలంటీర్ల సేవలు గర్వించదగువని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శనివారం ఉదయం జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలోవాలంటీర్లకుసేవామిత్రాసేవారత్నసేవా వజ్ర పురస్కారాలు దినోత్సవం సందర్భంగా వార్డు వాలంటీలకు అవార్డులను పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలంటే ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి చేరవేస్తున్నారని తెలిపారు అలాగే ప్రతి ఒకటో తేదీ న వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ప్రతి ఒక్కరికిపెన్షన్ఇంటి దగ్గరికి వచ్చి అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శివమ్మ వైస్ చైర్మన్ సింగరయ్య 11వ వార్డు కౌన్సిలర్ పోచిరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు పాల్గొన్నారు



సమావేశానికి హాజరైన వాలంటీర్లు

# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోపవరం పంచాయతీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యేరాచమల్లుశివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రవేశ పెట్టిన జగన్ ప్రజల వద్దకు పాలన తీసుకొని వచ్చారని తెలిపారు. ప్రజలు వారి ఇంటికి సమీపంలోనే అన్ని రకాల పనులు పూర్తి చేసుకునే వీలు కలిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, గోపవరం పంచా యతీ సర్పంచ్ గద్దె మోషే, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, ఉప మండ లాధ్యక్షుడు ఆసం దస్తగిరి రెడ్డి, ఉప సర్పంచ్ కొండయ్య, జేసీఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ మెంబర్ గోకుల మేరీ, వార్డ్ మెంబర్ ఆది రెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు ఆచారి కాలనీ శివారెడ్డి, మధు, వెంకటరెడ్డి, వైఎస్ఆర్సీపిమహిళానాయకురాళ్లు గజ్జల కళావతి, కొండా ధనలక్ష్మి, గుమ్మల్ల పద్మ, పార్వతీ, వైఎస్ఆర్సీపి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుమ్మలపల్లె యురేనియం మైన్స్ భద్రతను పరిశీలించిన అధికారులు



**వేముల మేజర్ న్యూస్ :** తుమ్మలపల్లె యురేనియం మైన్స్‌లో ప్రథమ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎం ఎస్ రావు కోరిక మేర ఇతర మైన్స్ ల నుండి పర్యవేక్షణ అధికారులైన కె కెరావు డిజిఎం/ ఐఎస్‌టిహెడ్ , సాయి యూనివర్సల్ మైనింగ్ సి ఈ ఓ కె ప్రభాకర్ రెడ్డి , నెల్లూరు డివిజన్ మైకా మైన్స్ నుండి వేలూరు వాసు మరియు సర్వేయోర్ శేఖర్ నాయుడుని పిలి పించడమైనది. వీరితో పాటు అభిజిత్, లక్ష్మి రంగయ్య, గణేష్, రాజు లతో కలిసి అండర్గ్రౌండ్‌లోని పని ప్రదేశాలను, వెంటిలేషన్, భద్రతలను పరిశీలించి మైన్స్ మేనేజర్ శేఖరం బాబు సెక్షన్ ఇంచార్జి మోహన్ రెడ్డి, గౌతమ్ వాసుదేవ రెడ్డి లకు తగు సూచలను ఇవ్వడం జరిగింది.మైన్స్ ఏజెంట్ శ్రీ కిషోర్ భగత్ ని పర్యవేక్షణ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మైన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగయ్యకు సత్కారం

**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి పొందిన కాకర్ల గంగయ్య ని ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ డీఈగా ఉన్న గంగయ్య పదవున్నది పొందినారు.వారు విజయవాడ హెడ్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించి, దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదవున్నది పొందిన గంగయ్య కి శాలువాలతో సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఏఈ నిఖిల్ పాల్గొన్నట్లు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్య తోనే ప్రతి ఒక్కరికి పేరు ప్రతిష్టలు : అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోండి

## – గీతాంజలి కళాశాల చైర్మన్ ఎస్వీ రమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్య తోనే ప్రతి ఒక్కరికి పేరు ప్రతిష్టలు వస్తాయని కావున ప్రతి విద్యార్థి చిన్నప్పటినుంచి మంచి క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గీతాంజలి కళాశాల చైర్మన్ ఎస్వి రమణ, ప్రిన్సిపాల్ ఎస్ వెంకట సుబ్బయ్య నాయుడు,మాజీ ఏజీపీ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు టి. లక్ష్మీనారాయణ, విశ్రాంత సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పలుకూరి రామాంజనేయులు, అధ్యాపకులు రామకృష్ణ రాజులు తెలిపారు. ఈరోజు రాజంపేట గీతాంజలి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్వెల్ వేడుకల్లో వారు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది విద్యార్థులకు చాలా కీలకమని తెలిపారు. ఈ విద్యను సక్రమంగా అభ్యసించి మంచి మార్కులు సాధించి ఇటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువు చెప్పిన అధ్యాపకులకు స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ప్రస్తుతం ఆడపిల్లలకు మంచి అవకాశాలు ఉన్నాయని 30% రిజర్వేషన్ కూడా ఉందని చెప్పారు. మగ పిల్లలకు తక్కువ అవకాశాలు ఉంటాయి కాబట్టి బాగా కష్టపడి చదవాలని చెప్పారు. చెడు స్నేహితులను సెల్ ఫోన్ లను పక్కనపెట్టి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. మీకు ఫోన్ వచ్చినప్పుడు ఆ ఫోను ను ధైర్యంగా తల్లిదండ్రులను మాట్లాడమని చెప్పినప్పుడే మీరు మంచి దారిలో పయనిస్తు న్నారని స్పష్టంగా అర్థం అవుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థి రోజుకు 18 గంటలు చదివితే తప్పకుండా ఉన్నత స్థాయికి ఎదుగుతారనితెలిపారు.గతంలోమేము చదువు కున్న రోజుల్లో ఇన్ని వసతులు ఉండేవి కావని ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉండేదని అయినప్పటికీ తాము కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగామని చెప్పారు అదేవిధంగా మీరు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య నాయుడు మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడం లేదని తెలిపారు కళాశాల నుంచి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కళాశాలలో చెప్పిన చదువు గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని తెలిపారు.అలాకాకుండాచాలామంది తల్లిదండ్రులు కువైట్లో ఉండి డబ్బులు పంపిస్తూ వారి గురించి ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు మరికొందరు ఉద్యోగరీత్యా ఇతర పాత్రలో ఉంటూ ఉదయం వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తూ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవడం లేదని తెలిపారు. కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ విద్యార్థులు వారిని సక్రమంగా ఉపయోగించు కోవడంలేదని వివరించారు. అధ్యాపకులను సక్రమంగా ఉపయోగించుకుని విద్యనుఅభ్యసిస్తేఉన్నత శిఖరాలను అధిరోహి స్తారనితెలిపారు.కళాశాలలో విద్యార్థులు కావలసిన అన్ని రకాల సదుపాయాలను చైర్మన్ రమణ సారు చక్కగా కల్పించాలనివివరించారు కావున విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. చివరగా కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు రకాల సినీ గేయాలకు తనదైన శైలిలో ఫోక్ డాన్సులు చేస్తూ తోటి విద్యార్థులను అధ్యాపకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనారాయణ, విమల, నాగ మునీంద్ర,సురేష్ , రమేష్ శ్రీధర్ వెంకటసుబ్బయ్యలక్ష్మీనారాయణ కళాశాల సిబ్బంది ప్రభాకర్,సునీల్,నరసయ్యతదితరులు పాల్గొన్నారు.



# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సూర్యనారాయణ

**నందలూరు (మేజర్ న్యూస్) :** మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.శనివారం నారెడ్డిపల్లి సర్పంచ్ ఛాంబర్‌లో మండల సర్పంచ్ ల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంబు సూర్యనారాయణను సర్పంచుల సంఘం అధ్య క్షునిగాఎన్నుకోవడం జరిగింది. అందరూ ఐక్యంగా కలిసి ముందుకు సాగుదామని ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా ఉండాలని సర్పం చులు అందరు కలిసి తీర్మానించారు. అనంతరం సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన జంబు సూర్యనారాయణ ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో టంగు టూరు సర్పంచ్ మైనుద్దీన్, నల్ల తిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల శిరీష నరసింహారెడ్డి, పాటూరు సర్పంచ్ అక్కిరెడ్డి స్వరూప, లేబాక సర్పంచ్ వెంకట నరసయ్య, టీపీపురం సర్ప ంచ్ లక్ష్మీదేవి, ఆడపూరు సర్పంచ్ ఎన్. చైతన్య భారతి, నందలూరు సర్పంచ్ మోడపోతుల సుభాషిని, మదనమోహన పురం సర్పంచ్ నిర్మల, ఎర్ర చెరువుపల్లి సర్పంచ్ మేడ రాజశేఖర్ రెడ్డి, పొత్తపి సర్పంచ్ సి.విజయ్ కుమార్,నాయకులుగీతాల నరసింహారెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, మొదపోతుల రాము, నందలూరు భాస్కర్‌రెడ్డి, సి. భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సూర్యనారాయణను సన్మానిస్తున్న సర్పంచులు

# లింగాల రాజకీయంపై కాంగ్రెస్ నాయకుల చర్చలు



**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా నాయకులు తుపాకుల నూర్ భాషా ఇంటిలో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి లింగాల రాజకీయంపై చర్చలు జరిపారు. శనివారం ఆయన నియోజక వర్గస్థాయి నాయకులతో లింగాల మండలంలో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలో ప్రతి గ్రామంలోనూ పూర్వ నాయకులతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చి ఆ దిశగా అడుగులు వేయాలంటే గ్రామాల్లో కచ్చితంగా బలోపేతం చేయాల్సి ఉందన్నారు.ప్రతి గ్రామంలోనూ ప్రతి బూతుకు కమిటీని నియమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మండల నాయకులను కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చేలా ఎన్నికల ప్రచారం కోసం మండల స్థాయి నాయకులు అందరూ కలిసి ఇంటింటికి వెళ్ళాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు అంబకపల్లి శ్రీకాంత్ ,లింగాల మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, తొండూరు మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వేముల మండల అధ్యక్షులు మహేంద్ర పులివెందుల నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు భాష తదితరులు పాల్గొన్నారు.

# దగా డిఎస్సి వద్దు- మెగా డీఎస్సీ కావాలి

## – ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థిపరిషత్(ఏబీవీపీ)ఆధ్వర్యంలో కలసపాడులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ నేను ఉన్నాను...నేను విన్నాను అని అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులకు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టి విద్యార్థులను, నిరుద్యోగులను పట్టించుకోకుండా మోసగించిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ అన్నారు. డీఎస్సీ విడుదల చేస్తానని,ప్రతి జనవరిలో జాబ్ క్యాలెం డర్ విడుదల చేస్తానని అలాగే పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మోసపూరిత వాగ్దా నాలు చేసి విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులను, నిరుద్యోగులను మోసగించి వారి జీవితాలతో చెల గాటం ఆడుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా జాబ్ లెస్ క్యాలెండర్ తో ఈ రాష్ట్ర ప్రభుత్వ నిరుద్యోగులకు చెవిలో పువ్వు పెట్టిందని అన్నారు.26 వేల పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 6100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం కేవలం ఎన్నికల కోసమే అని ఎన్నికల ముందు నిరుద్యోగులను మభ్య పెట్టడానికి వైసీపీ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని మండిపడ్డారు. దగా డిఎస్సీ ని రద్దు చేసి 26 వేల పోస్టులతో కూడిన మెగా డీఎస్సీ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఉద్యమాలను మరెన్నో చూస్తారని హెచ్చరించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

– విద్యార్థినీ,విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలి – ఘనంగా శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ,విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని వక్తలు సూచించారు.మదనపల్లి పట్టణంలోని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు రామతులసమ్మ కన్వెన్షన్ సెంటర్ నందు కరస్పాండెంట్ డాక్టర్ కె.నిర్మల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగలా జరిగాయి.ఈ వేడుకలకు ప్రముఖ సైకాలజిస్ట్,వి.ఎస్.ఆర్ గ్రాండ్స్ అధినేత సుధాకర్‌రెడ్డి,టూ టౌన్ రైటర్,వ్యాఖ్యాత రామ్మూర్తి, జ్ఞానోదయ పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు,విజేత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు శంకర్ యాదవ్, గాయత్రి కళాశాల కరస్పాండెంట్ శంకర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు ఎంతో కీలకమని, తమకు ఇష్టమైన గ్రూపు లను ఎంచుకొని చక్కగా చదువుకుని అను కున్న లక్ష్యాలను చేరుకోవాల న్నారు.స్వర్గీయ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని సాకారం చేసుకోండనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను చక్కగా అవగాహన చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు,జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ కె.నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన జరుగుతోందని,దీంతో మా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నర న్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.రాజేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ పురుషోత్తం,వైస్ ప్రిన్సిపాల్ దనుంజయ్ రెడ్డి,ఏఓ ఆనంద్ రెడ్డి,ఆర్ట్స్ ఇంఛార్జ్ నరసింహులు,ఇంచార్జి మధు కళాశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో బుద్ధి చెప్పడానికి ఆంధ్ర ప్రజలు సిద్ధం

– డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** ప్రత్యేక హెూదా కోసం తమ ఓటు హక్కుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి సంజీవ లాంటి ప్రత్యేక హెూదా రానందుకు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయనందుకు, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదలచేయనందుకు,మన రాష్ట్రానికి రాజధాని కట్టలేనందుకు, విభజన బిల్లులో ఉన్న అన్ని అంశా లను సాధించుకోలేకవిఫలము అయినందుకు ప్రజలు రేపు జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. 10ఏళ్ల పాల నలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన రాష్ట్రానికి తీరని నష్టం, అన్యా యం చేశారని ఆయన మండి పడ్డారు. ఇవన్నీ పరిణామాలు రాష్ట్ర ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, రాబోయే సార్వత్రికఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చినవెంటనే విభజన బిల్లులోఉన్నఅన్నిఅంశాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# సమాజంలో అంధత్వ నిర్మూలనే లయన్స్ క్లబ్ లక్ష్యం

– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజంలో అంధత్వ నిర్మూలనే లయన్స్ క్లబ్ లక్ష్యమని,లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 24 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.శనివారం మదనపల్లె లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి విజన్ టెస్ట్ లు నిర్వహించిన అనంతరం వైద్యులు, సలహాలు, సూచనలు అంది ంచి వారిని వారి స్వస్థలకు పంపడం జరిగింది. అలాగే వారికి మం దులు,కంటి అద్దాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షల శిబిరాల ద్వారా కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి వారి కుటుంబాల్లో కంటి వెలుగులు నింపడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్ర మాన్ని నిర్విఘ్నంగా ముందుకు తీసుకెళ్తున్న లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైద్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు,లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది సహకారాన్ని కొని యాడారు.ఎంతో మంది గ్రామీణ పట్టణ పేదలకు అంధత్వాన్ని దూరం చేసి వారి జీవితానికి భద్రత ధైర్యం ఇవ్వగలగడం సంతోషంగా ఉంద న్నారు. ముమ్ముందు ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్,పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,జివిస్టి సభ్యుడు లయన్ మహేష్, లయన్ డాక్టర్ నివేదిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధం సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయండి

**వేముల మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు సమీపంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభ కు వేముల మండలం నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ శనివారం సాయంకాలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అశేష జనవాహినీ మధ్య సిద్ధం సభకు హాజరై ఎన్నికల శంఖారావం పూరించనున్నారు అని,ఈ సభకు వేముల మండలం లోని సర్పంచ్ లు ఎంపీటీసీ లు ప్రజా ప్రతినిదులు, సచివాలయ కన్వీనర్‌లు, నాయకులు, గృహసారథులు, పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు , అభిమానులు , క్షేత్ర స్థాయిలో పనిచేసే పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగం కమిటీ సభ్యులు ఈ బహిరంగ సభ కు హాజరై విజయవంతం చేయలని అన్నారు.ప్రతి ఒక్కరూ పాల్గొని మన పార్టీ కి సంబందించిన అతి పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వైయస్సార్ పాలన కావాలంటే షర్మిలతోనే సాధ్యం

–కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి విజయ జ్యోతి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి పరిపాలన అందించాలంటే వైయస్ షర్మిల తోనే సాధ్యమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పోరుమామిళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పేర్కొన్నారు .ప్రస్తుత ప్రభుత్వం కరెంట్ బిల్లులు మరియు నిత్యావసర సరుకుల ధరలుఅలాగేపెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో ప్రజలు ఎంతో బాధపడుతున్నారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు అన్ని విషయాలలో సంక్షేమ పథకాలు అందించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని విజయ జ్యోతి తెలిపారు.ఈ ప్రభుత్వంలో అభివృద్ధి అంటే లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, భూ దందాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో నలుగురు తప్ప బాగుపడింది ఎవరూ లేరని, ప్రజలందరూ ఆలోచించి తమ ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీకి వెయ్యాలని ఆమె తెలిపారు.అలాగే మన రాష్ట్రంలో షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ , జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ సేవలపై అవగాహన

ఫిక్స్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ – ఏపీజీబీ మేనేజర్ స్రవంతి




**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో ఖాతాదారులకు బ్యాంక్ డిజిటల్ సేవలపై అవగాహన కల్పిస్తున్నామని గుడిపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ స్రవంతి పేర్కొన్నారు. శనివారం గుడిపాడు బ్రాంచి లో బ్యాంక్ డిజిటల్ సేవ గురించి మైకు ద్వారా వివిధ గ్రామాలలో ఖాతాదారులకు తెలియజేస్తున్నామని మేనేజర్ తెలిపారు. ఖాతాదారులు డిపాజిట్ చేసుకుంటే అత్యధిక వడ్డీ తమ బ్యాంకు ఇస్తుందని తెలిపారు. మా బ్యాంకు నందు ప్రధానమంత్రి బీమా పథకాలు పీఎంజెజెవై, ఎస్బివై, డిజిటల్ సేవల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు స్రవంతి తెలిపారు. రైతులకు పంట రుణాలు, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తామని మేనేజర్ స్రవంతి తెలిపారు. ప్రతి ఒక్కరు గుడిపాడు లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు అకౌంట్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నీలావతి, క్యాషియర్ శివప్రసాద్, అటెండర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబుకు దివానే సాహెబ్ ఉరుసు ఉత్సాహానికి ఆహ్వానం



ఉరుసు ఆహ్వాన పత్రిక అందుకుంటున్న సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బండ్లపెంటలో వెలిసిన హజరత్ సయ్యద్‌యూసుఫ్‌షాఖాదిరిఉరఫ్ 'దివానే సాహెబ్ దర్గా' ఉరుసు ఉత్సవాలకు టీటీడీపాలకమండలిమాజీసభ్యులు,రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని తన కార్యాలయంలో కలుసుకుని ఉరుసు ఉత్సవాలకు తప్పక హాజరుకావాలని దర్గా కమిటీ సభ్యులు అహ్వాన పత్రికఅందజేశారు.మార్చి1న గంధం, రెండవ తేదీ ఉరుసు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇషాక్ ,మహబూబ్ వలి,జావేద్, ఉబేద్ పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌తో చర్చలో పాల్గొన్న పందిటి మల్హోత్ర

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పందిటి మల్హోత్ర మైదుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకలాపాల మీద భవిష్యత్తు కార్యాచరణ మీద జనసేన పార్టీ బలోపేతం గురించి పొత్తు ధర్మం రాబోవు సార్వత్రిక ఎన్నికల ప్రచారం గురించి కేంద్ర కార్యాలయం మంగళగిరిలో పొలిటికల్ అఫైర్స్ కమిటి చైర్మన్ పిఏసి నాదెండ్ల మనోహర్ తో పవన్ కళ్యాణ్ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్‌తో సుధీర్ఘ చర్చ చేశారు. పలు రాజకీయ విషయాలపై మైదుకూరు నియోజకవర్గం లోని రాజకీయ పరిస్థితి బలోపే తంపై పందిటి మల్హోత్ర మైదుకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జనసేన కార్యకర్తల బలం పెంచే ప్రయత్నం చేస్తామని తెలపడం జరిగింది.





## నిరుపేదలకు వరం లాంటిది, సియంసహాయ నిధి

### ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** శనివారం రైల్వే కోడూరు పట్టణ స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాల యంలో సుమారు 15 లక్షల రూపాయల విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు అయిన వారిలో కాలువ. వసుం ధర 1లక్ష30వేలుపాతబజారు, రైల్వే కోడూరు. కపెళ్ళ. జయమ్మ.1లక్ష30 వేలు చిన్న ఒరం పాడు, ఓబులవారిపల్లె మండలం. తుంగా. లకేశ్వర రావు .2లక్షల 40 వేలు కంప సము ద్రం ,చిట్వేలు మండలం సంగరాజు వెంకట సుబ్బయ్య,65 వేలు నేతి వారి పల్లి ,చిట్వేలు మండలం నల సిద్దు. మంజుల వాణి1 లక్ష 30 వేల రూపాయలు. చియ్య వరం రైల్వే కోడూరు మండలం. సింగర నరసింహ1 లక్ష 50 వేల రూపా యలు.కె.ఎస్ అగ్రహారం చిట్వేల్ మండలం. అమదసాని.చెంగమ్మ 1 లక్ష రూపాయలు. నరసింగ రాజ పురం, పెనగలూరు మండలం ఎంబలూరు. సుబ్బన్న రూ.80 వేల రూపా యలు, అనంత సముద్రం, పుల్లంపేట మండలం. ఎర్ర బాపు. శైలజ 45 వేల రూపా యలు. దలవాయిపల్లి ,పుల్లంపేట మండలం. బొట్ల. రామ చంద్రారెడ్డి 23 వేల రూపాయలు.ఎస్ ఉప్పరపల్లి, రైల్వే కోడూరు మండలం తిరుపతిలోని హాస్పిటల్ నందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రైల్వే కోడూరు మండలం మాధవరంపోడు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి. జానుష్ణ రెడ్డి బాధితురాలకు 4 లక్షల 85 వేల రూపాయలఎల్ఓసివారికిచెక్కులను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఉపసర్పంచ్ తోట శివ సాయి, సర్పంచ్ శివయ్య, హరికృష్ణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రవి ,నాగరాజు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్

**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో నూతనంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా,అనంతరం తమ వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడ సమస్యలు ఎమన్నా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరాములపేటలో, సున్నంబట్టి వీదుల్లో బోరింగ్ సమస్యలుంటే రిపేర్ చేయించారు.ఏ సమస్య ఉన్నా వెంటనే తనకు తెలియచేయాలనీ ఆ సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు తెలిపారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని 32వ వార్డు గాంధీ రోడ్డు, కరెంట్ ఆఫీస్ రోడ్డు, మున్సిపల్ ఆఫీస్ పరిసర ప్రాంతంలో శనివారం సాయంత్రంగడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పత్రాలనుటిడిపి ఇంఛార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ సీతా రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, పాల్గొన్నారు.



## నేడు పెర్నపాడులో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా 7 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని పెర్నపాడు గ్రామంకి ఆది వారం ఉదయం 6 గంటలకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి రానున్నట్లు వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి తెలిపారు. శనివారం సాయంకాలం వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి మాట్లాడుతూ ఆది వారం ఉదయం 6 గంటలకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పెర్నపాడు గ్రామంకి చేరుకొని కోటి రూపాయలతో నిర్మించిన గోడౌన్,అలాగే 3 కొట్లతో వేసిన తారు రోడ్డు,అనంతరం 60 లక్షల తో నిర్మించిన పంచాయతీ కార్యలయం, కోటి యాభై లక్షల రూపాయలు తో నిర్మించిన శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభిస్తారు అని,అలాగే 50 లక్షలతో వేసిన యు జి డి పనులు, అలాగే వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు అని అన్నారు. అనంతరం శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట లో ప్రత్యేక పూజలలో పాల్గొంటారు అని అన్నారు అలాగే బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తారు అని కావున వేముల మండలంలోని ప్రజా ప్రతినిదులు నాయకులు అధికారులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పాల్గొని కార్య క్రమం ను విజయ వంతం చేయాలి అని వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి అన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో కలసపాడు గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం..

**కలసపాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ యువనేత నితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కలసపాడు గ్రామపంచాయతీలోఇంటింటిప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఓటర్లను కలిసి విజయమ్మ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.” కరపత్రాలు పంచుతూ పథకాలను వివరిస్తూ ప్రతి వ్యక్తికి నమస్క రిస్తూ టీడీపీ ఇంచార్జ్ బొజ్జా రోషన్న ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి మమ్ము లను అశీ ర్వదించాలని కోరారు. ప్రచారములో మాజీ మార్కెట్ చైర్మన్ రంతు మండల పార్టీ అధ్యక్షులు జి వెంక టరామిరెడ్డి ,ఉపాధ్యక్షులు పట్టాభి రెడ్డి .,ప్రధాన కార్యదర్శి బి భద్రయ్య , యువత అధ్యక్షులు కే దుగ్గిరెడ్డి , సలహాదారులు సి నాగేశ్వర రావు., కె జయరాం ,జ్ వి సుధాకర్ , అన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఖాసీం, పి హరికృష్ణ ,నాయకులు బి భాస్కర్ రెడ్డి , జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఓ సత్యం ,ఏ నాగేంద్ర. మాజీ సర్పంచ్ సోమిరెడ్డి బి నారాయణరెడ్డి , కత్తి తిమోతి , మాజీ సర్పంచులు ఎస్ మహబూబ్ బాషా , డి ఈశ్వరరెడ్డ పీసీ మస్తాన్ (కెప్టెన్ ), పి ఓబయ్య , మాజీ ఎంపీటీసీ స్ రవి జె రామాంజనేయరెడ్ జి వెంకటరెడ్డిబిరోశిరెడ్డి, ఎం బాలసిద్ధారెడ్డ వెంకటేశ్వర్లు ఎం రవి (స్టూడియోస్ జిలానిబాషాస్ శివరామిరెడ్డి డిరామకృష్ణరెడ్డి ,ప్రభాకర్,ఎం అంకన్న పి భూపాల్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే ప్రత్యేక హోదా సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్



**రాయచోటి, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, విభజనచట్టంలోని హామీలన్నీ నెరవేరాలన్నా ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవు తోందని రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడుగాజుల భాస్కర్ ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం నేటి దినపత్రిక సూర్య విలేకరితో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైయస్‌షర్మిలారెడ్డిపీసీసీ పగ్గాలు చేపట్టడం తో ఏపీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో మంచి ఊపు వచ్చిందన్నారు.

# ఓబులవారిపల్లి మండల సర్వేయర్‌ని వెంటనే సస్పెండ్ చెయ్యాలి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఓబులవారిపల్లి మండల సర్వేయర్ భవాని పైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. సిపిఎం. పార్టీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12.2024 తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేసి జెసి కి వినతి పత్రం ఇవ్వడం వలన జెసి స్పందించి శనివారం సర్వేర్ పైన ఎంక్వయిరీ అన్నమయ్య జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వరప్రసాద్ రాజంపేట డివిజన్ నుండి బాలాజీ వచ్చి మండల సర్వేరు భవాని చేసిన అవకతవకులు గురించి, వై కోట సచివాలయానికి వచ్చిన సందర్భంగా రైతులు భారీ ఎత్తున వచ్చి వివరించారు . జిల్లా అధికారి వరప్రసాద్ కొన్ని భూములను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సిపిఎం జిల్లా నాయకులు ఎం జయరామయ్య. సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. ఎం జయరామయ్య మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలంలో 22 పంచాయతీల్లో కూడా నిరుపేద అయినటువంటి ఎస్సీ .ఎస్టీ. బిసి మైనారిటీ వాళ్లకు ఇప్పుడు ఉన్నటువంటి మండల సర్వేరు భవాని ఏమాత్రం పేదల భూ సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తూ బడా నాయకులకు. రాజకీయ నాయకులు డబ్బులుకు లోబడి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దళితులు భూములను సర్వే చేయమని ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్న కూడా దళితులను చిన్నచూపు చూస్తూ పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ గడుపుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు మండల పరిధిలోదళితులువాళ్ల అనుభవంలో ఉన్నటువంటి భూములను సర్వే చేయమని పిలుచుకున్నప్పటికీ దళితుల భూములను అగ్రవర్ణాల వారికి కట్టబెడుతున్నారని అన్నారు. మండల పరిధిలో దళితులకు అగ్రవర్ణాల వారికి గొడవలు పెట్టి పోలీస్ స్టేషన్లో వరకు పోయేటట్లు మండల సర్వేయర్ చేస్తున్నారని అన్నారు. వెంటనే ఈ మండల సర్వేయర్ పైన పై అధికారులు వెంటనే చర్య తీసుకొని సస్పెండ్ చెయ్యాలి, అలా చేయక పోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కె వి పి యస్ నాయకులు హరిప్రసాద్‌కెవిపియస్‌మండల కార్యదర్శి ఎన్‌పెంచలయ్య.సిపిఐనాయకులుగోపాలు. తిరుపాలు. సుబ్రమణ్యం. గంగాధర్ రెడ్డి .రమణ. మండల పరిధిలో అన్యాయాన్ని అరికట్టాలనిభారీసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనతో అన్నివిధాలా వెనుకబడిపోయిన ఏపీ

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా ఐదేళ్ల రాష్ట్రం అన్ని విధాల వెనుకబడి పోయిందని మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నా సేనకు నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనితలు పేర్కొన్నారు.వారి ఆధ్వర్యంలో 61వ రోజైన శనివారం ప్రతి ఇంటికి జనసేన కార్యక్ర మాన్ని అనిబిసెంట్ సర్కిల్ నుండి బెంగ ళూరు రోడ్డు,చిప్పిలి ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని పారిశ్రామిక అభివృద్ధి చెందలేదన్నారు.తమిళనాడు అంటేనే అత్యధిక పరిశ్రమలు ఉన్న రాష్ట్రం, తెలం గాణ అంటే క్యాపిటల్ ఐటి,లైఫ్ సైన్సెస్, కర్ణాటక అంటే ఫార్చ్యూన్ 500 కంపెనీలో 400 కంపెనీలు ఉన్నాయన్నారు.నీతి అయోగ్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. గుజరాత్ అంటే వాణిజ్య వ్యాపార కేంద్రం ఆన్ సోర్ ఆయిల్ రిఫైనరీ,మహారాష్ట్ర అంటే దేశ ఆర్థిక రాజధాని ముంబై ఉందని,ఆఫ్ సోర్ క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి ఇక్కడి నుండి జరుగుతుం దన్నారు. బీహార్ అంటే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, కానీ మన రాష్ట్ర పరిస్థితి వస్తే ఆంధ్ర ప్రదేశ్ అంటేనే దేశంలో అతిపెద్ద రాష్ట్రాల్లో ఐదవ స్థానం ఉంది తప్ప,పరి శ్రమల్లో అధమ స్థానంలో నిలిచిందని విమర్శించారు.కానీ దేశంలోనే అతి ధనవంతులైన ముఖ్యమంత్రి మాత్రం మొదటి స్థానంలో ఉన్నారు. రాష్ట్రాన్ని మాత్రం అందకారం లోకి నెట్టేసారని,ఈ విషయాన్ని ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఇన్వెస్ట్ ఇండియా ప్రస్తావించింద న్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం జనసేన – టిడిపి కూటమిని గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు జగదీష్ బాబు,మదనపల్లి జనసేన నాయకులు కుప్పాల శంకర,కోటకొండ చంద్ర శేఖర్,ధరణి జనసేన సోను,షేక్ యాసిన్, అశ్వత్, గంగాధర, గణేష్,సుప్రీమ్ హర్ష,నవాజ్, శేఖర్, బహదూర్,వీర మహిళలు పద్మావతి, సురేఖ, ప్రభా వతి, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో జోస్ ఆలుక్కాస్ బ్రహ్మాండమైన ప్రారంభం

– సందడి చేసిన సినీ నటి పాయల్ రాజ్ పుత్ – ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా






**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం అతిపెద్ద బంగారు వజ్రాల ఆభరణాల జోస్ ఆలుక్కాస్ షోరూం శనివారం బ్రహ్మాండంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి పాయల్ రాజ్ పుత్ హాజరై పుర ప్రజలను అలరించింది.స్థానిక ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మదనపల్లి పట్టణంలో జోస్ ఆలుక్కాస్ ప్రారంభం కావడంశుభపరిణామమన్నారు.బంగారు,వజ్రాలు,వెండిఆభరణాల విక్రయాలలో అతిపెద్ద సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. నమ్మకానికి, నాణ్యతకు జోస్ ఆలుక్కాస్ చక్కని వేదిక అని ఆయన కొనియాడారు.ఇక్కడ షోరూం ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమందికి ఉపాధి లభించిందని తెలిపారు.జోస్ ఆలుక్కాస్ సంస్థ మరింత విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ అలుక్కా,పాల్ జె అలుక్కా మరియు జాన్ అలుక్కాలు మాట్లాడుతూ కనిష్టంగా రూ.50,000 విలువైన బంగారు ఆభరణాల కొనుగోలుపై ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్ కింద ఒక ప్రోత్సాహక బంగారు నాణేన్ని వినియోగదారులకు అందజేస్తున్నామన్నారు.ఈ ఆఫర్ ఫిబ్రవరి 21 వరకు మాత్రమేనన్నారు.వజ్రాలపై గణనీయంగా 20% తగ్గింపును,ప్లాటినం ఆభరణాలపై7%తగ్గింపును వినియోగదారులు పొందవ చ్చునన్నారు.అదనంగా వివాహ వేడుకల కోసం చేసే కొనుగోళ్లపై ఆకర్షణీ యమైన తగ్గింపులు ఉంటాయన్నారు.అంతేకాకుండా ప్రతి కొనుగోలుపై ఒక బహుమతి లభిస్తుందన్నారు.తమ పాత బంగారాన్ని కొత్త (హెచ్ యుఐడి) హాల్మార్క్ కలిగిన బంగారుభరణాలతో మార్పు చేసుకోవడం అనుబ ంధంగా ఉన్న ప్రయోజనాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైవిధ్యమైన, ఆకర్షణీయమైన బంగారం,వజ్రాలు ప్లాటినం కలెక్షన్ల సమ్మేళనం ఇప్పుడు మదనపల్లి పట్టణంలో కొలువుతీరిందని చైర్మన్ జోస్ అలుక్కా వెల్లడించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిఎస్‌ఆర్ గ్రాండ్స్ అధినేత డాక్టర్ సుధాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి,కౌన్సిలర్లు బిఏ ఖాజా, ఎస్.వి.రమణ,లతా సుధాకర్,కొండుపల్లి ప్రసాద్ బాబు,శ్రీనివాసులు, రహీం, నాయకులు సలీం ఇతర పట్టణ ప్రముఖులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాజి వెంకట స్వామి, మర్రి ప్రకాశంలను అరెస్ట్ చెయ్యాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :**
జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనీ 24/231 ఇంట్లో నూత నంగా నిర్మించిన బాత్ రూమ్ గోడలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాజి వెంకట స్వామి మర్రి ప్రకాశం లను అరెస్ట్ చేయాలని కోరుతూ మాల మహానాడు మహిళా నాయకురాళ్లు బాధిత మహిళ నాగులారాపు లలితమ్మతో కలసి జమ్మలమడుగు అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేశారు. అనంతరం మాల మహానాడు మహిళ నాయకురాళ్లు మాట్లాడుతూ లలితమ్మ గత 35 సంవత్సరాలుగా అదే ఇంట్లో స్థిర నివాసం ఏర్పరుచుకొని ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్ ఇతర ఆధారాలు అన్ని ఉన్నా రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పుకొనే రామాజీ ఇమ్మానుయేల్ మాల మహా నాడును అడ్డం పెట్టుకొని అక్రమాలకు, దౌర్జన్యా లకు, బ్లాక్ మెయిల్ చేస్తూ సాటి దళితరాలు అనే జాలి లేకుండా లలితమ్మను బెదిరించి తన ఇంటి పన్నును తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి జయమ్మ పేరున మార్పించిన రామాజీ ఇమ్మానుయేల్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నమ్మ, రూతమ్మ, గ్రేసమ్మ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న దళిత మహిళ లలితమ్మ

# సివిల్ సప్లయ్ హమాలీలకు ఆదివారం సెలవు ప్రకటించాలి

– పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని సివిల్ సప్లయ్ గోదాముల్లో లోడింగ్,అన్ లోడింగ్ చేస్తున్న హమాలీలకు ఆదివారం రోజున పనులు చేయించకుండా లీవులు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు.ఆమేరకు హమాలీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సివిల్ సప్లయ్ హమాలీలతో కలిసి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లా డుతూ వారం రోజులు పనిచేస్తున్న హమలీలకు ఆదివారం రోజున లీవు ఇవ్వాలని కోరారు.రోజు రోజుకు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని 12 సివిల్ సప్లయ్ గోదాముల్లో హమాలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని,ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరారు. హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని,గోదాముల్లో ఎలుకలు చేరి బియ్యం సంచులు కొరికేయడం కారనంగావాటినిశుభ్రంచేయడానికిహమాలీలకుఇబ్బంది కరంగా ఉందని, ఎలుకల నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం బాషా,రాంప్రసాద్,వెంకట నరసింహులు, సంపత్ కుమార్,చిన్నప్ప,అంజనేయులు,శంకర,శ్రీనివాసులు,దేవా పాల్గొన్నారు.

# లారీ బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా :రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె వై.జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం.జరిగింది ఈ ప్రమాదంలో లారీ బైక్ ఢీకొన్న ఘటనలో బైక్ నడుపుతున్న బి.జయరామరాజు (60) కి తీవ్రగాయాలు..అయినాయిపరిస్థితివిషమంగాఉండడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్‌కుతరలింపు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు పోలీసులు.

# కడప కలెక్టరేట్ ఎదుట నల్ల బ్యాడ్జ్‌లతో ఏపి జెఏసి ఉద్యోగులు భారీ ర్యాలీ

### ఉద్యోగుల అన్ని డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి - జిల్లా జెఏసి చైర్మన్ బి శ్రీనివాసులు



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యా, కార్మిక, పెన్షనర్లు ఐక్య కార్యాచరణ సమితి (జె ఏ సి )పిలుపు మేరకు శనివారం రోజు నల్లబ్యాడ్జ్ లతో మహావీర్ సర్కిల్ నుండి కడప కలెక్టరేట్ వరకు ర్యాలీ కలెక్టరేట్ ఎదుటధర్నా నిరసన కార్యక్రమం లో పాలొగొన్న ఏపి జెఏసి చైర్మన్ బి. శ్రీని వా సులు , జిల్లా పరిషత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి,జిల్లా అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి,యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జేఏసీ కన్వినర్ డి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలనుండి ఉద్యోగుల కు రావలిసిన అన్ని డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.ఐ ఆర్ 30% ఇవ్వాలని డిమాండ్ చేసారు.పై డిమాండ్స్. గౌరవ, ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డిగారు చొరవ చూపి పరిష్కహరించాలి 20/2/24 వ తేదీ జిల్లాలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తాం.27వ తేదీ చలో విజయవాడలో ర్యాలీ ధర్న చేస్తామన్నారు.ప్రభుత్వం చొరవ చూపి ఉద్యోగులకు పెండింగ్ డిమాండ్స్ పరిష్కరిం చాలి.ఈకార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య జె ఏ సి,నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, ,బాలపులయ్య, ,వాసన్, నరసింరెడ్డి,నిర్మల జోతి,గౌరీ,జోతి,వెంకట్ రెడ్డి ,కె చిన్నయ్య,సైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, కాటమయ్య, నాయకులు శ్రీనివాసులు, నాగార్జున బాలయ్య, భూషణం, పెన్షనర్ల అసోసియేషన్ రాధ కృష్ణ, కృష్ణ కుమారి, అరుణమ్మ, జానకి, బాదుల్లా పాల్గొన్నారు.

# అడవి పందులు అడ్డొచ్చి దంపతులకు తీవ్ర గాయాలు



**మదనపల్లి మేజర్‌న్యూస్ :** సంతకు వెళుతున్న దంపతుల ద్విచక్ర వాహనానికి అడవి పందులు అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి పడి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన తంబళ్లపల్లి మండలం, ఎర్రసానిపల్లి వద్ద శనివారం ఉదయం జరిగింది. వివరాలు... తంబళ్లపల్లి మండలం, కుమ్మరపల్లికి చెందిన రైతు దంపతులు వెంకటరమణ, పద్మావతి తంబళ్లపల్లి సంతలో కూరాకు అమ్ముకుని రావడానికి ద్విచక్ర వాహనంలో బయలు దేరారు. స్కూటర్ మార్గ మధ్యంలోని ఎరసానిపల్లి వద్దకు వెళ్ళగానే అడవి పందులు అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి పడి ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్రులను 108 సిబ్బంది చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించారు. దీంతో ఇద్దరికి ప్రణా పాయంతప్పి కోలుకుంటున్నారు..

# ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరంలాంటిది

### జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**
ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు వరం లాంటిదని లిజిల్లా పరిషత్ చైర్మన్ మరియు రాజంపేట అసెంబ్లీ నియోజక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్టీ అకేపాటి అమర్ నాథ్ రెడ్డిలి అన్నారు శనివారం ఆకేపాటి ఎస్టేట్లో దాదాపు 10 లక్షల 79 వేల రూపాయలు విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. వీరబల్లి మండలం వంగిమల్ల గ్రామానికి చెందిన రెడ్డప్ప కి 5 లక్ష రూపాయలు రాజంపేట మండలం అస్తవారం చెంచు రాజు పల్లి గ్రామానికి చెందిన వెంకట సుబ్బరాజు కు 1 లక్షా 40 వేల రూపాయలు వీరబల్లి మండలం మరియు గ్రామానికి చెందిన కృష్ణమూర్తికి 1లక్ష 20 వేల రూపాయలు సుండుపల్లి మండలం కురవపల్లి గ్రామానికి చెందిన రమేష్ గారికి 90,వేల రూపాయలు . నందలూరు మండలం అనే గ్రామానికి చెందిన ఓబిలు జయలక్ష్మి కి 85,వేల రూపాయలు వీరబల్లి మండలం ఎదపల్లి గ్రామానికి చెందిన ధర్మారెడ్డికి70వేలరూపాయలు సిద్ధవటం మండలం వెలుగు పల్లి జంగాలపల్లి చెందిన శాంతికి 28 వేల రూపాయలు వీరబల్లి మండలం ఎర్రం రాజు గారి పల్లిగ్రామానికిహరితకి30 వేల రూపాయలువీరబల్లి మండలం మట్లి గ్రామానికి చెందిన సుబ్బన్నకు 16 వేలు రూపాయలు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం పరిషత్ అధ్యక్షుడు గాలివీటి రాజేంద్ర నాథ్ రెడ్డి మండల నాయకులు నాగభూషణం మాజీ ఎంపిటీసీ రామ్ చిన్నారెడ్డి రామాం జనేయులు తదితరులు ఉన్నారు.

# పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి



**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందించే పశు బీమాను ప్రతి రైతు సద్వి నియోగ పరుచుకోవాలని మట్లి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ జయ ప్రకాష్ తెలిపారు మట్టి గ్రామపంచాయతీ పరిధిలోని పలువురు రైతులు చంద్రయ్య జనార్ధన్ రమేష్ చంద్రశేఖర్ కేశవులు ధర్మయ్య ల పశు వులకు సంబంధించి బీమా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మట్లి గ్రామంలో మిగతా రైతులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ పథకం మార్చి నెల చివరి వరకు ఉంటుందని పేర్కొన్నారు

# 2వ వార్డు ప్రజల ఆదరణ అనూహ్యం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :**
2వ వార్డు ప్రజల ఆదరణ అనూహ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారంత్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు లో హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రచార కార్యక్రమాన్ని వైసీపీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, వారి సతీమణి రాచమల్లు రమాదేవి నిర్వహించారు. ప్రచారంలో శాసనసభ అభ్యర్థిగా 3వ సారి తనను,పార్లమెంటు అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ 2వ వార్డు ప్రజల నుండి వైసీపీకి అనూహ్య స్పందన, మద్దతు వుందని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పాలన, స్థానిక నాయకత్వ సమర్థత వలనేఇది సాధ్యమైందన్నారు. 2వవార్డులోసంక్షేమం, అభివృద్ధి, సహాయం చూసి ప్రజలు తమను ఆదరించారని తెలిపారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. **నేటి సిద్ధం సభను జయప్రదం చేయండి :** నేడు అనంతపురం జిల్లా పరిధిలోని రాప్తాడులో జరగనున్న సీఎం జగన్ సిద్ధంసభను జయప్రదం చేయాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రొద్దుటూరు నుండి నేటి ఉదయం 8 గంటలకు కొర్రపాడు రోడ్డు లోని రాజన్న క్యాంటీన్ వద్దనుండి100 బస్సులు,100స్వంత వాహనాలలో బయలుదేరను న్నామనివివరించారు.కావున వైసీపీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి,రాష్ట్రఅదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రగతి, ముని భారతి, యువ నాయకుడు గురునాథ్ రెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు,కోఆప్షన్‌సభ్యులు మహిళా నాయకురాళ్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రీజెన్సీ అధినేత జియన్ నాయుడుని సన్మానం చేసిన టిడిపి నాయకులు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంపెనగలూరు మండలం కట్టావారిపల్లె పంచాయితిలోని అప్పా రాజపేట గ్రామం లో టీడీపి పార్టీ ప్రారంభం అలాగె స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం ప్రతిష్టకు రీజెన్సీ అధినేత జి యన్ నాయుడుని యన్ ఆర్ ఐటిడీపి సీనియర్ నాయకులు కొల్ల నరసింహ నాయుడు,కాకతీయ సేవాసమితి అద్యకులు శివ నారాయణ చౌదరి, కాకర్ల నాగేశ్వర నాయుడు మాజీ సర్పంచ్, మల్లి మరోతు ప్రధాన కార్యదర్శి యన్ ఆర్ ఐ కువైట్ , తదితరులు.వెళ్లి ఆహ్వానించడం జరిగింది

# మరోసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అరుదైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని నిమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి కోరుకున్నారు ఈ సందర్భంగా శనివారం జమ్మలమడుగు మండల పరిధి లోని మోరుగుడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమై ఎమ్మెల్యే మూలె సుధీర్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ మరొకసారి జగ నన్నను ముఖ్యమంత్రి గెలిపించు కోవాల్సిన భాద్యత మన అందరిదే అనితెలియచేశారు. ఏ ప్రభుత్వము ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల కోసం వైఎస్ జగన్ అన్న ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు చేనేత కార్మికులకు సంవత్సరానికి 24 వేల రూపాయలు ప్రభుత్వం అంది స్తుందని అలాగే ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తేదీన చేనేత పింఛను వృద్ధాప్య పెన్షన్లు వితంతువు పెన్షన్లు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున అందిస్తుందని అన్నారుఈకార్యక్రమంలో రమేష్ సుధాకర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పథకాల గురించి ప్రజలకు ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే

# మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** యాడికి కోన రోడ్డులోని శ్రీ వివేకానంద హై స్కూల్ వారి సహకారంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం శ్రీ వివేకానంద హైస్కూల్ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటల నుంచి శాంతిరాం హాస్పిటల్, కర్నూలు వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామనిఫౌండేషన్‌చైర్మన్‌మోరేలక్ష్మణరావుతెలిపారు. ఈ కార్యక్రమంలోకంటిసమస్యలుఉన్నవారికిడాక్టర్లచేపరీక్షలుచేయించుకొని అవసరమైన చికిత్సలుఉచితంగాచేస్తారన్నారు. కావున అటువంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరంకిహాజరైడాక్టర్లుచెప్పినసూచనలుపాటించాలని తెలిపారు. ఈ శిబి రంకి వచ్చువారుఆధార్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని హాజరు కావాలని కోరారు.